క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: టీఎస్‌ఎస్‌పీడీసీఎల్–11 కేవీ ఆజామాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏడీఈ విజయభాస్కర్ తెలిపారు. అంబర్‌పేట్ ఫీడర్ పరిధిలో ఎంసీహెచ్‌కాలనీ, ఆకాష్‌నగర్, రెడ్‌బిల్డింగ్, రామకృష్ణానగర్, వినాయక్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి 12 వరకు, ప్లే గ్రౌండ్ ఫీడర్ పరిధిలో బుర్జుగల్లీ, కుమ్మరివాడి, ఎర్కలబస్తీ, గాంధీ బొమ్మ, వాణీ ఫోటోస్టూడియో తదితర ప్రాంతాల్లో 11 గంటల నుంచి 2 గంటల వరకు, గోల్నాక ఫీడర్ పరిధిలో జైస్వాల్ గార్డెన్, మారుతీనగర్, తిరుమలనగర్ తదితర ప్రాంతాల్లో 2 గంటల నుంచి 5 గంటల వరకు, తిలక్‌నగర్ ఫీడర్ పరిధిలో తిలక్‌నగర్, 6 నెంబర్ క్రాస్‌రోడ్డు, అంబర్‌పేట్ తదితర ప్రాంతాల్లో 2 గంటల నుంచి 5.30 గంటల వరకు, 6 నెంబర్ ఫీడర్ పరిధిలో అశోక్‌నగర్, తిలక్‌నగర్, కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాల్లో 4 గంటల నుంచి 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కరాటే, కుంగ్‌ఫూలో విద్యార్థుల ప్రతిభ


పతకాలతో కాచిగూడకు చెందిన విద్యార్థులు

కాచిగూడ: కూకట్‌పల్లిలో జరిగిన 2వ జాతీయ కరాటే, కుంగ్‌ఫూ చాంపియన్ షిప్ –2023 ఎమ్మెల్యే కప్ పోటీలలో కాచిగూడకు చెందిన హెల్త్‌లీగ్, కర్ణాటక సాహిత్య మందిర్‌కు చెందిన విద్యార్థులు పాల్గొని 6 పతకాలను సాధించగా వారికి సర్టిఫికెట్లను అందజేశారు. సి.వరప్రసాద్ –కాంస్యం, ఎం.వైష్ణవి పసిడి, ఎం.కార్తీక్ రజతం, సుమన్ కాంస్యం, శ్రావణి కాంస్యం, రితేష్ పసిడి పతకాలను సాధించారు. సోమవారం కరాటే మాస్టర్ దామోదర్‌నాయక్ హెల్త్‌లీగ్ ప్రధానకార్యదర్శి శాంతిస్వరూప్ లీలే, కర్ణాటక సాహిత్య మందిర్ అధ్యక్షుడు సురేంద్ర కట్‌గేరి తదితరులు విద్యార్థులను అభినందించారు.

నేడు నగర గ్రంథాలయ ఆవరణలో బోనాలు

చిక్కడపల్లి: కేంద్ర గ్రంథాలయ సంస్థ ఆవరణలో బోనాల పండుగను నేడు ఉదయం 9గంటలకు చిక్కడపల్లిలోని రేణుకాఎల్లమ్మ ఆలయం వద్ద సంస్థ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సంఘం యూనియన్ అధ్యక్షుడు అయోధ్య, నగర ప్రధానకార్యదర్శి మహేందర్ మాట్లాడుతూ.. ఉత్సవాలకు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎ.శ్రీధర్, సంచాలకులు శ్రీనివాస్‌చారి, టీఎన్‌జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు రాజేందర్, హైదరాబాద్ జిల్లా ముజీబ్, హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కె.ప్రసన్నరామ్మూర్తి పాల్గొంటారన్నారు.

ముషీరాబాద్ ఆప్ ఇన్‌చార్జిగా రాకేష్‌సింగ్ ఠాకూర్



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ముషీరాబాద్ నియోజకవర్గం ఆమ్‌ఆద్మీ పార్టీ ఇన్‌చార్జ్‌గా రాకేష్‌సింగ్ ఠాకూర్‌ను నియమించారు. ఈ మేరకు సోమవారం ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సుధాకర్, సికింద్రాబాద్ పార్లమెంటరీ ఇన్‌చార్జ్ డాక్టర్ హరిచరణ్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. పార్టీ నాయకులు సాయికుమార్, రవి, లక్ష్మణ్, సయ్యద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

'ఒక్కసారైనా హిమాలయ యాత్ర చేయాలి'


జాతీయ పతాకంతో దేవదాసు

చిక్కడపల్లి: జీవితంలో ఒక్కసారైనా హిమాలయాల యాత్ర చేయాలని యోగా గురువు చిక్కా దేవదాసు అన్నారు. హిమాలయ సాహసయాత్రలో భాగంగా ఆయన సోమవారం ప్రపంచంలోనే అత్యంత ఎతైన మైనస్ డిగ్రీ పర్వత శ్రేణిని రోడ్డుమార్గం ద్వారా చేరుకుని సందర్శించి జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయగీతాన్ని ఆలపించారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక్కసారైనా హిమాలయాలను సందర్శించాలని ఆ యాత్రలు జీవితంలో సంతృప్తినిస్తాయన్నారు.

వార్డు కార్యాలయాలకు సమస్యల వెల్లువ


జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయం (ఫైల్)

వార్డుల వారీగా వచ్చిన ఫిర్యాదులు- పరిష్కారం ..

డివిజన్	వచ్చినవి	పరిష్కరించినవి	పెండింగ్
కాచిగూడ	123	106	17
గోల్నాక	68	63	05
అంబర్‌పేట	134	122	12
బాగ్‌అంబర్‌పేట	83	72	11

ప్రతి వార్డుకు రోజూ ఐదుకు పైగా ఫిర్యాదులు
- దాదాపు 90 శాతం పరిష్కారం
- పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధిలైట్ల సమస్యలే అధికం

అంబర్‌పేట: వార్డు కార్యాలయ వ్యవస్థ ప్రజలకు చేరువ అవుతుంది. స్థానికంగా వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసి అందిస్తున్న సేవలు ప్రజలకు ప్రయోజనకరంగా మారాయి. వార్డు కార్యాలయాల్లో అధికారయంత్రంగా అందుబాటులో ఉంటూ.. ఫిర్యాదులను స్వీకరిస్తుండటంతో ప్రజలు ఉపశమనం పొందుతున్నారు. చిన్న సమస్యలు దాదాపు అప్పటికప్పుడు పరిష్కారం అవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. వార్డు కార్యాలయాలకు ఆన్‌లైన్, నేరుగా ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. వచ్చిన ఫిర్యాదులను అధికారులు, సిబ్బందికి బదిలీ చేసి పరిష్కరిస్తున్నారని సమాచారం.

- ప్రధానంగా పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధిలైట్ల సమస్యలే అధికంగా వస్తున్నాయి. వీటితో పాటు చెట్లకొమ్మల తొలగింపు, లోప్రెషర్ నీటిసరఫరా, వీధికుక్కల బెడద, అంతర్గత రోడ్లు తదితర సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు.

గత 25 రోజుల్లో..

గత నెల జూన్ 16న వార్డు కార్యాలయాల సేవలు ప్రారంభం కాగా.. మంత్రి కేటీఆర్ స్వయంగా అంబర్‌పేట నియోజకవర్గంలోని కాచిగూడ వార్డు కార్యాలయాన్ని ప్రారంభించి సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు.

నిధులతో జాప్యం...

సాధారణ ఫిర్యాదులతో పోలిస్తే నిధులు అవసరమున్న సమస్యలు పరిష్కరించడానికి జాప్యం జరుగుతుంది. అంతర్గత రోడ్ల నిర్మాణం, కలుషిత తాగునీటి సరఫరా, డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం వంటి సమస్యలను పరిష్కరించడానికి అంచనాలకనుగుణంగా నిధులు మంజూరు కావాల్సి ఉంటుంది. నిధుల మంజూరు కాంట్రాక్టర్లు సకాలంలో పనులు చేయడం ద్వారా సమస్య పరిష్కారం అవుతుంది.

నల్లకుంట డివిజన్‌కు లభించని వార్డు కార్యాలయం..

- నియోజకవర్గంలో ఉన్న ఐదు డివిజన్‌లలో అతి కష్టం మీద 4 డివిజన్‌లకు వార్డు కార్యాలయాలు లభించాయి. వార్డు కార్యాలయ వ్యవస్థ అందుబాటులోకి వచ్చి దాదాపు నెల రోజులు గడిచిన నల్లకుంట డివిజన్‌కు మాత్రం వార్డు కార్యాలయం ఏర్పాటు చేయడానికి కార్యాలయ భవనం లభించలేదు. డివిజన్‌లో సామాజిక భవనాలు, పార్కుల్లో భవనాలు ఉన్నప్పటికీ వార్డు కార్యాలయం ఏర్పాటుకు పరిష్కారం లభించడం లేదు.

ప్రభుత్వ భవనాలైనా.. ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటుకు డివిజన్‌లో కార్యాలయం లభించకపోవడం శోచనీయం. అధికారులు ప్రతిపాదనలు చేసినా.. నేటికి నల్లకుంట డివిజన్ వార్డు కార్యాలయం ఏర్పాటు కాలేదు.

వార్డు కార్యాలయాల చిరునామాలు..

కాచిగూడ విక్రమ్‌నగర్ కమ్యూనిటీహాల్, గోల్నాక డివిజన్ నెహ్రూనగర్ వార్డు కార్యాలయం, అంబర్‌పేట డివిజన్ పటేల్‌నగర్ కమ్యూనిటీహాల్, బాగ్ అంబర్‌పేట డివిజన్ వాంబేహౌసింగ్ కాలనీ కమ్యూనిటీహాల్‌లో వార్డు కార్యాలయాలు సేవలందిస్తున్నాయి.

సద్వినియోగం చేసుకోండి..

వార్డు కార్యాలయాల్లో అన్ని విభాగాల అధికారులు నిత్యం అందుబాటులో ఉంటున్నారు. ప్రజలు స్థానికంగా ఎదురౌతున్న సమస్యలను నేరుగా ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవచ్చు. జాప్యం లేకుండా పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నల్లకుంట డివిజన్ వార్డు కార్యాలయం త్వరలోనే ఏర్పాటు చేస్తాం.

– జీహెచ్‌ఎంసీ సర్కిల్–16 డీఎంసీ వేణుగోపాల్

పార్కు అభివృద్ధి పనుల పరిశీలన


ఎంఎన్‌ఆర్ పార్కులో సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నల్లకుంట: నియోజకవర్గంలోని పార్కులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. సోమవారం నల్లకుంట డివిజన్ పరిధి టీఆర్టీ కాలనీలోని ఎంఎన్‌ఆర్ పార్కును ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా లాన్ ఏర్పాటు, పూల మొక్కలు, బల్లల ఏర్పాటు తదితర సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంఎన్‌ఆర్ పార్కులో సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు. హెచ్‌ఎండీఏ ఈఈ శంకరయ్య, డీఈ సౌమ్య, ఏఈ రుద్రమ, కాలనీవాసులు, బీఆర్‌ఎస్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు



చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్ సబర్మతినగర్ బస్తీలో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బీజేపీనేతలు స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. నగర బీజేవైఎం మాజీ అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్ బీజేపీ నాయకులతో కలిసి సోమవారం బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ ఓవర్‌ఫ్లో, నల్లాల్లో కలుషిత నీటిసరఫరా సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేయగా.. కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్‌తో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా బస్తీలో జరుగుతున్న షాబాద్ బండల ఫ్లోరింగ్ పనులను పరిశీలించారు. పార్టీ ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేష్, ఆకుల అభిషేక్, ప్రశాంత్, డేవిడ్, సతీష్ పాల్గొన్నారు.

'కేంద్ర పాలనలో దేశం అభ్యున్నతి'


కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీజేపీ నేతలు

అంబర్‌పేట: ప్రధాని నరేంద్రమోదీ 9 ఏళ్ల పాలనలో దేశం ఎంతో అభ్యున్నతి సాధించిందని బీజేపీ గద్వాల జిల్లా ఇన్‌చార్జ్ వెంకట్‌రెడ్డి తెలిపారు. సోమవారం గోల్నాక డివిజన్‌లో జరిగిన మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమానికి ఆయన హాజరై ఇంటింటికీ మోదీ తొమ్మిదేళ్ల పాలన కరపత్రాలను పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు రవీందర్‌గౌడ్, కె.నర్సింగ్‌రావుయాదవ్, కృష్ణంరాజు, రమేష్, రంజిత్ రెడ్డి, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఐపీఎం ఉద్యోగుల సమస్య పరిష్కారానికి కృషి


ముత్యాల సత్యనారాయణగౌడ్‌ను అభినందిస్తున్న ఐపీఎం ఉద్యోగులు

కాచిగూడ: ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం)లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషిచేస్తున్నట్లు టీఎన్జీఓస్ సెంట్రల్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షుడు డాక్టర్ ముత్యాల సత్యనారాయణగౌడ్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిన ఐపీఎం ఉద్యోగులు తిరిగి తెలంగాణ ఐపీఎంకు రావడానికి టీఎన్జీఓస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు మామిండ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీష్‌ల ఆధ్వర్యంలో ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణ పీఆర్‌సీ ప్రకారం వేతనాలు అందకపోవడంతో టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో పీఆర్‌సీ ప్రకారం వేతనాలు అందుకున్న ఉద్యోగులు సోమవారం నారాయణగూడలోని టీఎన్జీఓస్ ఐపీఎం యూనిట్ కార్యాలయంలో సత్యనారాయణగౌడ్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. టీఎన్జీవోస్ ఐపీఎం యూనిట్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్‌రావు, కార్యదర్శి ప్రదీప్, ప్రశాంత్, పద్మావతి, భారతి పాల్గొన్నారు.

సాహిత్య మందిర్ అధ్యక్షుడిగా విఠల్ జోషి



కాచిగూడ: కర్ణాటక సాహిత్య మందిర్ అధ్యక్షులుగా విఠల్ జోషి కాచిగూడలోని కర్ణాటక సాహిత్య మందిర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. 03 జూలై 2022న కర్ణాటక సాహిత్య మందిర్‌కు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా సురేంద్ర కట్గేరి, విఠల్ జోషీలకు సమానంగా ఓట్లు రావడంతో ఎన్నికల అధికారి చేరో సంవత్సరం పాటు అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించాలని ప్రకటించారు. సురేంద్ర కట్గేరి పదవీకాలం ముగియడంతో విఠల్ జోషి ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం



నల్లకుంట: నల్లకుంట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నర్సింహబస్తీకి చెందిన లక్ష్మీనారాయణ (లక్ష్మణ్) నియమితులయ్యారు. ఈ మేరకు పీసీసీ మాజీ అధ్యక్షుడు వీ. హనుమంతరావు ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో రెండోసారి డివిజన్ అధ్యక్షుడిగా నియమించినందుకు వీహెచ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌యాదవ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కాచిగూడ అధ్యక్షుడిగా సీహెచ్ శ్రీకర్..

కాచిగూడ: కాంగ్రెస్ పార్టీ కాచిగూడ డివిజన్ అధ్యక్షుడిగా సీహెచ్ శ్రీకర్ నూతనంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

బోనాల వేడుకలకు మెరుగైన సౌకర్యాలు


సమీక్షా సమావేశంలో కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి

అంబర్‌పేట: బోనాల ఉత్సవాలకు డివిజన్‌లోని ఆలయాల వద్ద భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి తెలిపారు. సోమవారం కార్పొరేటర్ కార్యాలయంలో డివిజన్‌కు సంబంధించిన అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయాల వద్ద పారిశుద్ధ్యం, వీధిలైట్లు, మురుగు చేరకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. ఏఎంహెచ్‌ఓ జ్యోతిబాయిలతో పాటు అధికారులు, సిబ్బంది, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు బోనాల చెక్కుల పంపిణీ

ముషీరాబాద్: నియోజకవర్గంలో బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ప్రభుత్వం విడుదల చేసిన బోనాల ఉత్సవాల చెక్కులను నేడు ఉదయం 10.30 గంటలకు భోలక్‌పూర్ దేవునితోటలోని భవానీశంకర దేవాలయంలో పంపిణీ చేయనున్నట్లు బీఆర్‌ఎస్ నేత ప్రభాకర్ తెలిపారు.

13న బాలమురళీకృష్ణ జయంత్యుత్సవం



చిక్కడపల్లి: జాతీయ వాద్య కళాకారుల సంఘం సంగీత భారతి ఆధ్వర్యంలో ఈ నెల 13న ప్రఖ్యాత సంగీతజ్ఞులు డాక్టర్ బాలమురళీకృష్ణ 93వ జయంతిని త్యాగరాయగానసభలో నిర్వహిస్తున్నట్లు చెన్నారావు, పద్మా గోవర్ధన్‌లు తెలిపారు. శాస్త్రీయ సంగీత కళాకారుడు డీవీ మోహనకృష్ణ గాత్ర గోష్ఠి ఉంటుందని వయొలిన్ కళాకారుడు డాక్టర్ అన్నవరపు రామస్వామికి డాక్టర్ బాలమురళీకృష్ణ స్మారక జీవన సాఫల్య పురస్కారం బహుకరిస్తామని ప్రకటించారు.

బోనాల నిర్వహణ కమిటీకి చెక్కుల పంపిణీ


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

కాచిగూడ: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలో బోనాల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం కాచిగూడ తుల్జాభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎండోమెంట్ ద్వారా మంజూరైన చెక్కులను బోనాల పండుగ ఆలయాల నిర్వహణ కమిటీ ప్రతినిధులకు ఎమ్మెల్యే అందజేశారు. నియోజకవర్గ పరిధిలో రూ.35 లక్షల వరకు 89 చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా అన్ని పండుగలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ బోనాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని దీనికి పూర్తిస్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలు పనిచేస్తాయన్నారు. కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి, అంబర్‌పేట కార్పొరేటర్ ఈ. విజయ్‌కుమార్, దిడ్డి రాంబాబు, ఎర్ర భీష్మదేవ్, బాబ్జీ, కె.సదానంద్, సునిల్ బిద్లాన్, శ్రీకాంత్, కన్నె రమేష్‌యాదవ్, భీమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో నాయకత్వ లక్షణాలు మెరుగు


ర్యాంకులను ప్రదానం చేస్తున్న వివేక్‌వెంకటస్వామి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఎన్‌సీసీ విద్యార్థులకు గొప్పవరం లాంటిదని ఎన్‌సీసీతో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని అంబేడ్కర్ విద్యా సంస్థల చైర్మన్, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాలలో ఎన్‌సీసీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కేడెట్‌లకు ర్యాంక్ ప్రమోషన్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్‌సీసీ లాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ఈ పోటీ ప్రపంచంలో విద్య అనేది ఒక శక్తివంతమైన ఆయుధమన్నారు. విద్యను అశ్రద్ధ చేయకుండా మంచి మార్కులు సాధిస్తూ.. ఏకకాలంలో ఎన్‌సీసీ కూడా చేస్తూ.. మంచిగుర్తింపు పొందాలన్నారు. ఎన్‌సీసీ విభాగం సీటీఓ అధికారి ఏలుపోతుల వెంకటేష్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ రిషికాంత్, డాక్టర్ రత్నకుమారి, ప్రిన్సిపాల్ డాక్టర్ భవానీ, అడ్మిన్ ఆఫీసర్ ఎన్. కిరణ్‌కుమార్ తదితరులున్నారు.

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి


వీల్‌చైర్స్ పంపిణీ చేస్తున్న రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్

కాచిగూడ: సామాజిక సేవాకార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ బొల్లం సంపత్‌కుమార్ అన్నారు. వీబీజీ వ్యవస్థాపకులు మడిపడిగె రాజు జన్మదినం సందర్భంగా నిర్వహించిన పలు సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని పేద మహిళలకు కుట్టుమిషన్లు, దివ్యాంగులకు వీల్ చైర్స్, జైపూర్ అవయవాలు, స్కూల్ పిల్లలకు స్కాలర్‌షిప్స్, నోట్‌బుక్స్ నిరుపేదలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. వీబీజీ ఫౌండేషన్ చైర్మన్ రాము, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, ప్రసాద్, రమేష్, రవి, నీల విజయలక్ష్మి, సాయినిఖిత తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేస్తే చర్యలు


జరిమానా విధిస్తున్న జాయింట్ కమిషనర్ ఉమాప్రకాష్

ముషీరాబాద్: బహిరంగ ప్రదేశాల్లో నిబంధనలకు విరుద్ధంగా చెత్త వేస్తే జరిమానా విధిస్తామని జీహెచ్‌ఎంసీ స్వచ్ఛ భారత్ మిషన్ జాయింట్ కమిషనర్ ఉమాప్రకాష్ తెలిపారు. సోమవారం బాగ్‌లింగంపల్లి, విద్యానగర్, రాంనగర్ తదితర ప్రాంతాల్లో జాయింట్ ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బాగ్‌లింగంపల్లిలో వ్యర్థాలను తొలగించిన తరువాత కూడా ఓ షాపు యజమాని వ్యర్థాలను పారవేయడంతో రూ.500, ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించినందున మరో రూ.500 మొత్తం వేయి రూపాయలు జరిమానా విధించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్దకు వచ్చే ఆటోరిక్షాలలో తడి, పొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలన్నారు. లేదంటే జీహెచ్‌ఎంసీ నిర్దేశించిన పాయింట్లలో మాత్రమే చెత్త వేయాలని సూచించారు. ఏఎంఓహెచ్ మైత్రేయి, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి ఘట ఊరేగింపు




ఊరేగింపులో పాల్గొన్న ముఠా జైసింహ తదితరులు

అంబర్‌పేట: మహంకాళి అమ్మవారి ఘట ఊరేగింపు గోల్నాక జైస్వాల్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. సోమవారం అమ్మవారి ఘటానికి స్థానికులు స్వాగతం పలికారు. అనంతరం ఒడిబియ్యం, పసుపు కుంకుమలు సమర్పించి భక్తిని చాటుకున్నారు. స్థానికులు శ్రీనివాస్‌ముదిరాజ్ పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

ముషీరాబాద్: మహంకాళి అమ్మవారి ఘటం ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. సోమవారం ముషీరాబాద్‌లోని ఎల్లమ్మ దేవాలయం నుంచి ప్రారంభమైన ఘటానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్‌ఎస్ గ్రేటర్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ యువజన విభాగం నగర నాయకుడు ముఠా జైసింహ, ఆలయ కమిటీ చైర్మన్ ఎయిర్‌టెల్ రాజు అమ్మవారి ఘటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఎక్స్‌అఫీషియో మెంబర్ వై.చంద్రమౌళి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సంగిశెట్టి రాజ్‌కుమార్, గౌరీశంకర్ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్‌చారి, పార్టీ సీనియర్ నాయకులు శివముదిరాజ్, డివిజన్ ఉపాధ్యక్షులు బల్ల ప్రశాంత్, ఆలయ కమిటీ ధర్మకర్తలు పూసగోరఖ్ నాథ్, రూపాశ్రీ, సదానంద్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వసుంధర తదితరులు

చిక్కడపల్లి: తెలుగు యూనివర్సిటీ, నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో గాంధర్వం.. సాధనాత్ సాధ్యం జాతీయస్థాయి సదస్సును ఈనెల 15,16 తేదీల్లో తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, విశ్వవిద్యాలయం నృత్యశాఖాధిపతి డాక్టర్ వనజాఉదయ్ తెలిపారు. సోమవారం దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను రాష్ట్ర ఖజానా, లెక్కలశాఖ ఉపసంచాలకులు వసుంధర, వనజాఉదయ్‌లు సంయుక్తంగా ఆవిష్కరించారు. భారతీయ శాస్త్రీయ సంగీతం, నృత్యరీతులపై 50 మందికి పైగా నిష్ణాతులైన గురువులు, కళాకారులు వివిధ రంగాల ప్రముఖులు తమ పరిశోధనాత్మక ప్రసంగాలు చేస్తారన్నారు. సెమినార్ సమన్వయకర్తలు నిష్ఠల సుధామాల, ఇందిరాదేవీ జంటనగరాల యువ కళాకారులు ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

ఘనంగా నికోలా టెస్లా జయంతి వేడుకలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: ముషీరాబాద్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నికోలా టెస్లా 163వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై నివాళులర్పించారు.

- అధ్యక్షుడిగా వై.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ ఎండీ ఖమ్మర్, కోశాధికారి ఎన్.ప్రవీణ్‌కుమార్ తదితరులను ఎన్నుకున్నారు. టీఎస్‌పీఈటీయూ రాష్ట్ర అధ్యక్షులు రఘు, ప్రధాన కార్యదర్శి విఠల్‌ప్రసాద్, కోశాధికారి వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ వివిధ ప్రాంతాల ఎలక్ట్రీషన్‌లు పాల్గొన్నారు.